www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 21, ఆగస్టు 2025

పేజీలు: 04



# ప్రకృతిని రక్షించుకుందాం 'తీజ్' నిర్వహిద్దాం

- మూడ్ ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం
- లంబాడీల సంస్కృతి రక్షించుకుందాం
- గోర్ బోలీని కాపాడుకుందాం ఇతర మతాల దాడిని అరికడదాం

అచ్చంపేట,(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఆర్.భరత్)-ఆగస్టు 20:

**అమ్రాబాద్ మండలం లక్ష్మాపూర్ తండాలో తీజ్** పండుగ ఘనంగా నిర్వహించారు ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే పండుగ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే పండుగ అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్ అన్నారు. తొమ్మిది రోజులపాటు బుట్టల్లో విత్తనాలు వేసి తీజ్ పండుగను నిర్వహించుకున్నారు వారు తండాల్లో ఉన్నటువంటి పెద్ద అమ్మాయిలు నాయక్ కారో భారీ డావో నసబి ఇతర పెద్దల సమక్షంలో ఈ తీజ్ కార్యక్రమం నిర్వహించారు ఇందులో పెళ్లి కాని అమ్మాయిలు అధిక సంఖ్యలో పాల్గొని రోజువారీగా ఉయ్యాల ఊగుతూ పాటలు పాడుకుంటూ పెద్దలను గౌరవిస్తూ నీసులేకుండా ఆకుకూరలతో తిండి తింటూ తొమ్మిది రోజులపాటు తీసిన నిర్వహించారు. మొదటగా సీట్ల పండుగను నిర్వహించి ఆ తంతును వంగించుకుని తీసిని ప్రారంభించారు దీనికి అటవీ సంపద పశుసంపద లంబాడీల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా వస్తున్నటువంటి ఆచారాన్ని కొనసాగుతూ వస్తున్నారు. మిగతా 2లో..







# దళితుడికి అవమానం?

- ప్రస్తుత సమాజంలో కుల పిచ్చి ఇంకా ఉందా
- వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్‌కే అవమానం
- బాధితుడు శివాజీ గెలవయ్య

2లో..

# నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న దుకాణాల లైసెన్స్‌లు రద్దు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల

మహబూబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 20:

**యూరియా కొరతను అధిగమించేందుకు** వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయ నిర్మల అన్నారు. జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల మిగతా 2లో..



# దళితుడికి అవమానం?

- ప్రస్తుత సమాజంలో కుల పిచ్చి ఇంకా ఉందా
- వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ కే అవమానం
- బాధితుడు శివాజీ గెలవయ్య

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్/చారకొండ వెంకటేష్)- ఆగస్టు 20:

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో నివాసం ఉంటున్న శివాజీ గెలువయ్యకు యాదవులు అవమానించారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళితుడైన శివాజీ గెలువయ్యకు గ్రామంలో ఉన్న వేణుగోపాల స్వామి ఆలయం దగ్గర ఉట్లు కొట్టే కార్యక్రమానికి వస్తున్న సందర్భంలో నువ్వు గుడి లోపలికి రావద్దని యాదవులు బహిష్కరించడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. విషయం ఏమిటంటే వేణుగోపాల స్వామి ఆలయానికి శివాజీ గెలువయ్య చైర్మన్గా కొనసాగుతున్నాడు. చైర్మన్ కె అవమానం జరగడం విశేషం. ప్రస్తుత సమాజంలో ఇంకా కుల పిచ్చి ఉందా అని పలువురు చర్చించుకుంటున్నారు. దళితుడైనదుకే ఆలయానికి రావద్దా.. ఇది ఎక్కడైనా లిఖితపూర్వకంగా రాసి ఉందా? దళితులకు ఇంకెన్నల్లు ఈ అవమానాలు అంటూ దళిత మేధావులు అంటున్నారు. ఇట్టి విషయంపై బాధితుడు తీవ్ర మనోవేదలతో గురయ్యాడు. దళితులకు ఆలయ ప్రవేశాలు లేకుండా ఆపివేస్తున్న అగ్రవర్ణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘం మేధావులు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునారవృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న షాపుల లైసెన్సులు రద్దు

(మొదటిపేజీ తరువాయి..)

ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్ల లో ఈపాస్ మిషన్లలో పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని, అలాగే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ప్రకృతిని రక్షించుకుందాం తీజ్ పండుగ నిర్వహిద్దాం



(మొదటిపేజీ తరువాయి..)

ఈ తీజ్ పండుగ లక్ష్మాపూర్ తండాలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి జరుగుతుంది దీనికి అమ్రాబాద్ మండలంలో ఉన్నటువంటి గ్రామాల తండాల నుండి అధిక సంఖ్యలో లంబాడీలు తరలివస్తారు చివరి రోజు లక్ష్మాపూర్ నుంచి లక్ష్మీనరసింహస్వామి చెరువులో తీజ్ నిమగ్నం చేస్తారు. తరతరాలుగా వస్తున్నటువంటి సాంప్రదాయం మీద ఇతర మతాల దాడులు అధికమవుతున్నాయి దీనితోపాటు తమ మాతృభాష సాంస్కృతి సాంప్రదాయాలు గ్రామీణ కరుమరుగయ్యే పరిస్థితి ఉన్నది కనుక దీనికి గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా సినిమాల ద్వారా ప్రచారం చేస్తూ ఈ సంస్కృతిని కాపాడాలి ఈ కార్యక్రమంలో మూడు డిజెలతో పాటు పాటలు పాడుతూ డాన్స్ చేస్తూ తమ సంస్కృతిని ఉట్టిపడే విధంగా నిర్వహించారు నాయక్ లక్ష్మణ్ నాయక్ కార్బరి లక్ష్మణ్ మోతిలాల్, నాగరాజు, బాలు దీప్లాల్ పాల్యా హనుమంతు జయరాం మునియా దిక్కు పాండు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.









# 'శిశు సంజీవని'ని సద్వినియోగం చేసుకోండి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్/చారకొండ వెంకటేష్)–ఆగస్టు 20:

అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో శిశు సంజీవని ఎస్. ఎన్. సి. యు కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుట్టిన వెంటనే శిశువులు ఏ అనారోగ్య సమస్యలతో శిశు సంజీవనిలో చేరుతున్నారు, రికార్డులను, మందుల నిలువలను తనిఖీ చేశారు. పుట్టిన చిన్నారులకు వెంటనే టీకాకరణ చేయాలని చిన్నపిల్లల వైద్య నిపుణులకు సూచించారు. శిశు సంజీవనీలో తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టిన చిన్నారులకు, పసిరికలు తదితర అనారోగ్య సమస్యలకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. కావున అచ్చంపేట పరిసర ప్రాంతాలనున్న ప్రజలు శిశు సంజీవని సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తదనంతరం సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నడింపల్లి, చందాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. పల్లె దవఖాన డాక్టర్లు ప్రతిరోజు ఓపి సేవలు అందించాలని, క్రమం తప్పకుండా అధిక రక్తపోటు, మధుమేహ రోగులను పరీక్షించి క్రమం తప్పకుండా మందులు వాడేటట్లు, ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించే విధంగా ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ముఖ్యంగా సీజనల్ అంటు వ్యాధుల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డి ఎంహెచ్ ఓ వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. గర్భవతుల, చిన్నారుల టీకా కరణ రికార్డులను, మందుల నిలువలను తనిఖీ చేశారు. మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వాక్సిన్, మందుల నిల్వలను, గర్భవతుల ఈ డి డి (కాన్పు అయ్యి తేది) చార్ట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శిశు సంజీవని పీడియాట్రీషియన్స్ డాక్టర్ ప్రశాంత్, సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, మన్ననూర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గౌతం, డి వి ఎల్ ఎం కుమార్, ఫార్మసీ అధికారి భగత్, శ్రీకాంత్, ఇతర పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఆగస్టు 20:

మండలంలోని పోచంపల్లి గ్రామంలో నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏఈవో విశ్వశాంతితో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నానో టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేసిన నానో యూరియా, సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. దీని వాడకంతో పంటలలో అధిక ఉత్పాదకత, మంచి నాణ్యత కలుగుతుందని వివరించారు. ఒక్క ఎకరానికి కేవలం అర లీటరు నానో యూరియా సరిపోతుందని, దీన్ని రెండు దఫాలుగా పిచికారీ చేయాలని సూచించారు. ఇది రైతులకు ఖర్చులను తగ్గించడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు. యూరియాను అధికంగా వాడటం వలన నేల సారవంతత తగ్గిపోతుందని, భవిష్యత్‌లో పంటల ఉత్పాదకతకు ఆటంకాలు కలుగుతాయని అన్నారు. నానో యూరియా వినియోగం ద్వారా నేల ఆరోగ్యం కాపాడబడుతుందని, పంటలు మరింత పచ్చగా, బలంగా పెరుగుతాయని వివరించారు. నానో యూరియా తక్కువ పరిమాణంలోనే ఎక్కువ ఫలితాన్ని ఇస్తుందని రైతులు గుర్తించాలన్నారు. రైతులు ఈ కార్యక్రమంలో ప్రశ్నలు అడిగి, నానో యూరియా వాడకం పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. అధికారులు రైతులకు ప్రదర్శనాత్మకంగా నానో యూరియా పిచికారీ చేసి చూపించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీకి నివాళులు

పెద్దవంగర (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఆగస్టు 20:

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ భారత రాజకీయ చరిత్రలో అపూర్వమైన నాయకుడని, దేశ అభివృద్ధి కోసం తన యవ్వనాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. ఆధునిక భారతానికి పునాది వేసిన నాయకుడిగా, సమాచార విప్లవానికి నాంది పలికిన దూరదృష్టి కలిగిన మహానుభావుడని కొనియాడారు. దేశానికి సమగ్ర అభివృద్ధి, ఐక్యత కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహానీయుడని అభివర్ణించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలు, కలలు నిజం కావడానికి కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని సురేష్ పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత, సాంకేతిక ప్రగతికి కృషి చేయాలని సూచించారు.



# వనపర్తి వైద్య విద్యార్థికి నీట్ పీజీలో ఆల్ ఇండియా 16 ర్యాంక్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ వైకుంఠ రెడ్డి మనవడు రిత్విక్ రెడ్డి ఈ ఏడాది నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 684 మార్కులతో 16వ ర్యాంక్ సాధించాడు. స్వప్న భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో చాలా చురుకైన విద్యార్థిగా ముందున్నాడు. ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో చదివిన రిత్విక్ రెడ్డి 2019 నీట్ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్ లో గల ఎయిమ్స్ లో మెడిసిన్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. ఆ తర్వాత ఎలాంటి కోచింగ్ లు



తీసుకోకుండానే ఇంట్లోనే స్వతహాగా ప్రిపేర్ అయ్యి 2025 నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 16 వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో ఒకటవ ర్యాంకు సాధించి తల్లిదండ్రుల లక్ష్యాన్ని చేరుకున్నాడు. అలాగే చిన్ననాటి నుంచి తన మనవడికి అన్ని విధాల ఆర్థిక తోడ్పాటు అందించిన నానమ్మ ప్రమీల తాతయ్య వైకుంఠ రెడ్డిల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ మనవడు రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు తో పాటు జాతీయస్థాయిలో 16 వ ర్యాంకు సాధించడం వెంకటేశ్వర స్వామి కృపగా భావిస్తున్నామని వారు అన్నారు.



## ఇండ్లు కూలిన బాధితులకు చిన్నన్న పరామర్శ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

అకాల వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులను ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి పరామర్శించారు. బుధవారం పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్ శెట్టి, మోజర్లలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు దయాకర్, జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన బోయ అంజయ్య లకు చెందిన ఇండ్లు కూలిపోయాయి. ఈ సందర్భంగా బాధితుల ఇండ్లకు వెళ్లి కూలిన ఇంటి మిద్దెలను పరిశీలించారు. రెవెన్యూ శాఖ ద్వారా బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెంటన్న యాదవ్, రఘు బాల్చందర్ రాఘవేందర్ రెడ్డి గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మందడిలో "స్నేహ హస్తం"

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల పరిధిలోని చిన్న మందడి గ్రామానికి చెందిన గుండెమోని నాగరాజు అనే వ్యక్తి రెండు నెలల క్రితం మృతి చెందగా తన చిన్ననాటి మిత్రులు స్నేహ హస్తం అందించారు. పెద్దమందడి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2005-06 పదో తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులు 84 వేల రూపాయలు జమ చేసి మృతుడి భార్యా పిల్లలకు అందజేశారు. తాము అందించిన డబ్బులతో పిల్లల చదువులు కుటుంబ అవసరాలకు పొదుపుగా వాడుకోవాలని వారు సూచించారు.

## ఉమామహేశ్వరీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన



### - ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీనివాస్

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 20**

బాల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలోని ఉమామహేశ్వరీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ రోజు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ పరంగి రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీనివాస్, సీఐ నాగరాజు, బాల్మూర్ ఎస్ఐ రాజేందర్ హాజరయ్యారు. ఇ సందర్భంగా మాట్లాడిన డీఎస్పీ సైబర్ నేరాల పెరుగుతున్నయి ముప్పులను ప్రస్తావిస్తూ, ప్రతి పౌరుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విలువైన సూచనలు అందించారు. ముఖ్యంగా విద్యార్థులు ఇంటర్నెట్‌ను జాగ్రత్తగా, బాధ్యతగా వాడుతూ ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా ఉండాలని సూచించారు. అదే విధముగా వాట్సాప్ గ్రూపులో వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేయకూడదు అన్నారు దాని ద్వారా మీ మొబైల్ ఉన్న డేటా వారికీ పోతుంది అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గున్నారు.





## చెంచుల చెంతకు అంబేద్కర్ ఓపెకి యూనివర్సిరి విద్య

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 20**

విద్యకు నోచుకోకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఆడవుల్లో నివసిస్తున్న గిరిజనులైన ఆదివాసిలైన చెంచులకు, గోండులకు కోయలకు కొల్లాము, తదితర జాతులకు డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ వార్సిటి వ్యాటి కేవలం 500 రూపాయలకు విద్యనందిస్తుంది.శ్రీ ఉమామహేశ్వరీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి మాట్లాడుతూ విద్య లేక పోవడంతో ప్రభుత్వ, పువేటు రంగాలలో ఉపాధి లభించడం, అదేవిధంగా ఆరోగ్య సంరక్షణ దొరకడం లేదన్నారు. కావున అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యతో పాటు ఉపాది పోదేవిధముగా సమత, ఆదివాసీలకు, ట్రాన్స్ జెండర్స్కు వెహబ్, రాసని సహకారంతో (స్టెప్) స్టైఫండ్ ఆధారిత విద్యా కార్యక్రమం తో పాటుగా.. విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తుంది. 18 నుండి 27 సంవత్సరాల మధ్య వయస్సుగల విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ కు అర్హులు అని అన్నారు .బిల్లకల్, చెంచుగూడెం వెళ్లి చెంచు విద్యార్థులలో అవగాహనను కల్పించడానికి, డాక్టర్. బి.ఆర్. అంబెద్కర్డ్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ నుండి డాక్టర్. వై వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఆఫ్ (ఎల్.ఎస్.ఎస్.బి) అదే విధంగా ప్రొఫేసర్ రవీంద్రనాద్,సల్మాన్ డైరెక్టర్ ఆఫ్ (ఇ ఎమ్ఆర్సి) , డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సెంటర్ 143 కొండనాగుల వారు పాల్గొన్నారు.

## వెంకటయ్య యాదవ్ ను పరామర్శించిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందిన అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పరామర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెంకటయ్య యాదవ్ నివాసానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మంచి పౌష్టికాహారం తీసుకొని త్వరగా కోలుకొని జనజీవన స్రవంతిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు సహదేవ్ యాదవ్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ బాధిత కుటుంబానికి చిన్నన్న పరామర్శ.

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల కేంద్రానికి చెందిన మల్లేష్ యాదవ్ అనే గొర్రెల కాపరి మంగళవారం విద్యుత్ షాక్ తగిలి ఆకస్మిక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి బుధవారం పార్తివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున ఆదుకుంటారని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను పట్టించుకోని ప్రభుత్వం

**-ముదిరాజుల అభివృద్ధికి మొండి చేయి**

**-రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య ఉన్నప్పటికీ అభివృద్ధిలో శూన్యం**

**-చేప పిల్లల పంపిణీ పై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం**

**-జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గాండ్ల కృష్ణ ముదిరాజ్**



నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి. ఆగస్టు 20

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేప పిల్లల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తుందని మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గాండ్ల కృష్ణ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అధిక శాతం ఉన్న ముదిరాజులకే మొండి చేయి చూపిస్తే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం పాలనలో ముదిరాజుల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పథకాలతో పాటు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. దీనికి తో పాటు ముదిరాజుల ఎదుగుదలకు చెరువులు, కుంటల్లో చేప పిల్లలు పంపిణీ చేసి ఆదుకుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేప పిల్లల పంపిణీ ఊసే లేదని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఉపాధి కోసం టూ వీలర్స్ వెహికల్, ఫోర్ వీలర్ ఫ్రీగా ఇవ్వడంతో పాటు ఉపాధి పొందడానికి సబ్సిడీ లోన్లు అందజేసింది అన్నారు. మెదక్ జిల్లాలో 308 మత్స్యకార సొసైటీలు ఉన్నాయని ఎంతోమంది చెరువుల మీద ఆధారపడి బ్రతికే మత్స్యకారులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్సకారులను పట్టించుకోకుండా చేప పిల్లల పంపిణీలో నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడకుంటే మత్స్యకారులంతా ఎక్కడికి అక్కడ ఆందోళనలు, ధర్నాలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా మత్స్య సహకార సొసైటీలు ఉన్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల పట్ల శ్రద్ధ వహించి ముదిరాజుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ తో పాటు ఉపాధి అవకాశాల కోసం సబ్సిడీ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు కుంటలు నిండగానే చేప పిల్లల పంపిణీ చేసిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువు కుంటలు పొంగిపొర్లుతున్నప్పటికీ చేప పిల్లల పంపిణీ చేపట్టడంలో నీలి నీడలు కమ్ముకుంటుందని, ఎంతోమంది మత్స్యకారులు చేప పిల్లలపై ఉపాధి కోల్పోయి రోడ్డునపడి పట్టణాలకు వెళ్లి కంపెనీలలో, అడ్డాకూలిలుగా మారుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహించకుండా ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని లేదంటే ముదిరాజులు ఏకమై ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కనికరించి ముదిరాజులకు ప్రభుత్వ పథకాలు తోపాటు చేప పిల్లల పంపిణీ చేయాలని కోరారు.



# వనపర్తిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని రాజీవ్ చౌక్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ నేతృత్వంలో భారీ గజమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు నేతలు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ 40 ఏళ్ల వయసులో భారత దేశ అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి అయ్యాడని 1991లో ఎన్నికల ప్రచారంలో ఉండగా హత్యకు గురైనట్లు వారు తెలిపారు. రాజీవ్ గాంధీ నాయకత్వం వహించిన రోజుల్లోనే దేశం సాంకేతిక విప్లవం దిశగా అడుగులు వేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, యాపర్ల రామ్ రెడ్డి, బ్రహ్మం చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కుల కార్పొరేటికరణ సభను విజయవంతం చేద్దాం



**- బహిరంగ సభ వాల్ పోస్టర్లు విడుదల....**

**- హత్యలు... మరణకాండలు ఇంకెన్ని రోజులు...?**

**- పౌర హక్కుల సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య....**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 20:

ఈనెల 24 తేదీన జరగబోయే ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభకు తెలంగాణ ప్రజలు నలుమూలల నుండి తరలిరావాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య పిలుపునిచ్చారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండల పరిధిలో ఉన్న వంకేశ్వరం గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఆయా రాజకీయ పార్టీల కు సంబంధించిన బాధ్యులు, దళిత, కుల సంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళ, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు అందరూ కలిసి వాళ్ళు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..... మధ్య భారత దేశంలో ఆదివాసులను గత రెండున్నర దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల కంపెనీల కోసం ఆదివాసీలను వేటాడుతూ, హత్య చేస్తూ అక్కడ ఉన్న కోట్లాది రూపాయల విలువైన కలిసిన సంపదను దోచుకునేందుకు ఆదాని, అంబానీలకు అప్పగించడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ మధ్యకాలంలో ఆదివాసి ఉద్యమాలు బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో సల్వా, జుడుము, గ్రీన్ హంట్ సమాధాన్ ప్రహర్ ఆపరేషన్ లతో పాటు నేడు జనవరి 1, 2024 నుండి కగార్ పేరుతో పాశవికమైన అత్యాకాండము కొనసాగిస్తూ, ఇప్పటివరకు 70 ఎన్కౌంటర్లో 600కు పైగా ఆదివాసులను, ఉద్యమకారులను హత్య చేసిందన్నారు. ఇంకా చాలా దున్నట్లుగా దారుణ మరణ కాండను కొనసాగిస్తూన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 వరకు మావోయిస్టు రైతర భారత్ ను నిర్మిస్తామని ప్రగడ్బాలు పలుకుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సంఘీభావ సభకు సిఎల్సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వక్తలు మహేష్ కుమార్ గౌడ్, టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్, కూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎమ్మెల్యే జాన్ వెస్లీ, సిపిఎం ఆదివాసి సామాజిక



కార్యకర్త సోనిసోరి, సుప్రీంకోర్టు లాయర్ బేలా భాటియా, పోటు రంగారావులతో పాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ముఖ్య నేతలు పాల్గొంటారన్నారు. బుధవారం వాల్ పోస్టర్లు విడుదల చేసిన వారిలో... టి పి ఎఫ్ రాష్ట్ర కో, కన్వీనర్ ఎడ్ల అంబన్న, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ముద్దనూరు లక్ష్మీనారాయణ, టి ఎన్ వి ఎఫ్ కన్వీనర్ గోరటి అనిల్ కుమార్, సిఎల్సి నాయకుడు పంబలి బాలయ్య, ఉమా శంకర్, జేఎల్ లక్ష్మయ్య, బియ్యాని వెంకటేష్, కెఎన్పిఎస్ జిల్లా కో కన్వీనర్ మంతటి పర్వతాలు, ఎడ్ల సుల్తాన్, లక్ష్మాపూర్ మస్తాన్, ఎడ్ల జగన్, బాలస్వామి, సిపిఐ తాలూకా కన్వీనర్ పెర్మల గోపాల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థులకు బట్టలు, నగదు అందజేత

**- రసాయన శాస్త్రవేత్త డాక్టర్ కర్నాటి విష్ణువర్ధన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 20:






చిన్నతనంలో విద్యభ్యాసం అభ్యసించిన చిన్ననాటి మిత్రుడు నేడు మళ్లీ అదే పాఠశాలలో చదువుతున్న 21 మంది అనాధ విద్యార్థులకు బట్టలు, నగదు అందజేయడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గం మండల కేంద్రంలోని చదువుకున్న డాక్టర్ కర్నాటి విష్ణువర్ధన్ రెడ్డి తన స్నేహితులతో కలిసి బుధవారం ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న 21 మంది అనాధ విద్యార్థులకు ఒక్కొక్కరికి జత బట్టలు, రూ. 2000 చొప్పున ఇవ్వడం జరిగింది. డాక్టర్ కర్నాటి విష్ణువర్ధన్ రెడ్డి ప్రస్తుతం అమెరికాలోని బోస్టల్ లో రసాయన శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. తన తండ్రి, అన్న చెన్నారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున వారి జ్ఞాపకార్థంగా ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్ తెలిపాడు. అదేవిధంగా ఎన్నారై పోరం తరపున అమ్రాబాద్ మండలంలోని అన్ని పాఠశాలలకు చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మిత్రుడు కర్నాటి రాములు, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.